ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 20.11.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జనతా దళ్ యునైటెడ్ అధినేత నితీష్ కుమార్ ఈ రోజు బిహార్ ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు నుండి మూడు రోజుల పాటు ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పర్యటిస్తారు.

3. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ20 నాయకుల సదస్సులో పాల్గొనడానికి రేపటి నుండి రెండు రోజుల పాటు దక్షిణాఫ్రికాలోని జోహన్నస్ బర్గ్ లో పర్యటిస్తారు.

4. భారత షట్లర్లు లక్ష్యసేన్, హెచ్.ఎస్ ప్రణయ్ నిన్న సిడ్నీలో జరిగిన ఆస్ట్రేలియాన్ ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో పురుషుల సింగిల్స్ లో రెండవ రౌండ్ కు చేరుకున్నారు.

-------------------------

**BIHAR NDA MEETING**

జనతా దళ్ యునైటెడ్ అధినేత నితీష్ కుమార్ ఈ రోజు బిహార్ ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉదయం 11 గంటలకు పట్నాలోని చారిత్రాత్మక గాంధీ మైదానంలో జరుగుతుంది. ప్రధానమంత్రి నరేంద్రమోది, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతారు. నిన్న నితీష్ కుమార్ ఎన్డీఏ శాసన సభా పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్నాలో జరిగిన కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల సమావేశంలో ఎన్డీఏలోని ఐదు పార్టీల ఎమ్మెల్యేలు నితీష్ కుమార్ ను ఏకగ్రీవంగా

ఎన్నుకున్నారు. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో NDA అఖండ విజయం సాధించిన సంగతి తెలిసిందే. 243 మంది సభ్యుల్లో 202 సీట్లను గెలుచుకుని కూటమి తిరిగి అధికారంలోకి వచ్చింది. BJP నాయకుడు సామ్రాట్ చౌదరి పార్టీ శాసనసభా నాయకుడిగా ఎన్నికయ్యారు. విజయ్ సిన్హా ఉప నాయకుడిగా ఎన్నికయ్యారు.

**NSD**

----------------------

**NCDC-AMIT SHAH**

సహకార సంస్థలకు సాధికారత కల్పించడానికి ఆర్థిక సహాయం అందించడానికి జాతీయ సహకార అభివృద్ధి సంస్థ - NCDC బలమైన మాధ్యమంగా ఉద్భవించిందని కేంద్ర సహకార శాఖ మంత్రి అమత్ షా అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన NCDC 92వ జనరల్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి మాట్లాడారు. చెక్కెర మిల్లులు పాడి పరిశ్రమలో సర్క్యూలర్ ఏకానమీ వ్యవస్థను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని అమిత్ షా తెలియజేశారు. ఇది రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుంది. గత కొన్ని సంవత్సరాలలో సహకార సంస్థలకు NCDC అందిస్తున్న ఆర్థిక సహాయం దాదాపు 4 రెట్లు పెరిగి 95 వేలకోట్ల రూపాయలకు చేరుకుందని మంత్రి అన్నారు. NCDC సహాయంతో వెయ్యికి పైగా మత్స్యకారుల ఉత్పత్తి సంస్థలు, ఎఫ్ఎఫ్ పీఓలు బలోపేతం అయ్యాయని ఆయన తెలియజేశారు. విజయవాడలో కొత్త ప్రాంతీయ కార్యాలయాన్ని, వివిధ రాష్ట్రాలలో ఉప కార్యాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా **NCDC** సహకార పరిధిని విస్తరించందని సహకార మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

----------------------

**PM SOUTH AFRICA VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 20వ జీ20 నాయకుల సదస్సులో పాల్గొనడానికి రేపటి నుండి రెండు రోజుల పాటు దక్షిణాఫ్రికాలోని జోహెన్నస్ బర్గ్ లో పర్యటిస్తారు. ఇది గ్లోబల్ సౌత్ లో వరసుగా నాలుగవ సారి జరుగుతున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో ప్రదానమంత్రి జీ20

ఏజెండాపై భారతదేశపు దృక్పథాన్ని ప్రకటిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సదస్సులోని మూడు సెషన్లలోనూ, ప్రధానమంత్రి ప్రసంగిస్తారని భావిస్తున్నారు. ఈ సందర్భంగా జెహాన్నెస్ బర్గ్ లో ఉన్న కొంత మంది ప్రపంచ నాయకులతో మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. దక్షిణాఫ్రికా ఆతిథ్యం ఇస్తున్న ఇండియా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా నాయకుల సమావేశంలో కూడా ప్రధానమంత్రి పాల్గొంటారు.

**NSD**

**----------------------**

**EVE PM - PM KISAN**

ప్రధానమంత్రి నరేంద్రమోది తమిళనాడులోని కోయంబత్తూరులో PM-KISAN పథకం 21వ విడత కింద దేశ వ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను నిన్న విడుదల చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... ఒకే సీజన్‌లో ఒక ఎకరం భూమిలో సహజ వ్యవసాయ పద్ధతిని అవలంబించాలని, అద్భుతమైన ఫలితాలను చూడాలని రైతులకు పిలుపునిచ్చారు.

**BYTE ... PM MODI**

**NSD**

**----------------------**

**PREZ-VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు నుండి మూడు రోజుల పాటు ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పర్యటిస్తారు. ఛత్తీస్‌గఢ్ లోని అంబికాపూర్‌లో జరిగే జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకకు రాష్ట్రపతి హాజరవుతారు. తన పర్యటన రెండవ రోజున, రాష్ట్రపతి తెలంగాణ, సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో 2025 భారతీయ కళా మహోత్సవాన్ని ప్రారంభిస్తారు. ఈసారి పశ్చిమ భారత రాష్ట్రాలైన గుజరాత్, రాజస్తాన్, మహారాష్ట్ర, గోవాతో పాటు డామన్ డయ్యూ, దాద్రానగర్ హవేలీ కేంద్రపాలిత ప్రాంతాల సాంస్కృతిక, కళా, సాహిత్య, పర్యాటక ప్రదర్శనగా ఈ మహోత్సవం ఉంటుంది. పర్యటనలో చివరి రోజైన ఈనెల 22 శనివారం,

ఆంధ్రప్రదేశ్, పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల ప్రత్యేక సమావేశంలో రాష్ట్రపతి పాల్గొంటారు.

**NSD**

----------------------

**VISA-UAE**

భారతదేశం, యుఏఈ పౌరుల కోసం వీసా ఆన్ అరైవల్ VOA సౌకర్యాన్ని కొచ్చిన్, కాలికట్, అహ్మదాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాలకు విస్తరించింది. యుఏఈ పౌరులు ఇప్పుడు భారతదేశంలో తొమ్మిది ప్రధాన ఎంట్రీ పాయింట్ల వద్ద VOA ను పొందుతారు. గతంలో ఈ సౌకర్యం న్యూఢిల్లీ, ముంబై, కోల్ కతా, చెన్నై, బెంగళూర్, హైదరాబాద్ కేంద్రాలలో అందుబాటులో ఉండేది. ఈ పథకం కింద భారత దేశానికి వచ్చే యుఏఈ పౌరులు 60 రోజుల వరకు ఉండగలరు. పర్యాటకం, వ్యాపారం, వైద్య ప్రయోజనాల కోసం ఈ సదుపాయం ఉపయోగించుకోగలరు. దరఖాస్తు దారులు కనీసం 6 నెలల చెల్లుబాటుతో పాస్ పోర్టులను కలిగి ఉండాలి.

**NSD**

----------------------

**MINORITY AFFAIRS - PILGRIMS**

సౌదీ అరేబియాలోని మదీనా మక్కా హైవే పై జరిగిన బస్సు ప్రమాదంలో భారతీయ యాత్రికులు ప్రాణాలు కోల్పోవడంపై మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్త చేశారు. మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ భారత రాయబారుల కార్యాలయం అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ సాధ్యమైన అన్ని సహాయాలను అందిస్తున్నారు. భారత కాన్సులేట్ జనరల్ సీజీఐ అవసరమైన వైద్య సహాయాన్ని కాన్సులేట్ సహాయాలను అందిస్తోంది. ప్రమాదంలో మరణించిన భారతీయ పౌరుల కుటుంబాలకు సహకరించడానికి మదీనాలోని హజ్ యాత్రికుల కార్యలయంలో ఒక క్యాంపు కార్యాలయాన్ని సీజీఐ ఏర్పాటు చేసింది. ఒక టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ ను కూడా అందుబాటులో ఉంచింది.

**NSD**

----------------------

**Birla UN Reform**

వేగంగా మారుతున్న ప్రపంచ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని ఐక్యరాజ్యసమితి ప్రస్తుత వ్యవస్థను తిరిగి మూల్యాంకనం చేయడం అవసరమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. సమకాలీన సవాళ్లను పరిష్కరించే సంస్కరణల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన 26వ అంతర్జాతీయ ప్రధాన న్యాయమూర్తుల సమావేశం ప్రారంభ సమావేశంలో బిర్లా ప్రసంగించారు. యుద్ధం, ఉగ్రవాదం, వాతావరణ సంక్షోభాలు, డిజిటల్ ముప్పు వంటి క్లిష్టమైన సమస్యలతో ప్రపంచం పోరాడుతున్నందున, సంభాషణ, సహకారం, సకాలంలో ప్రపంచ సంస్కరణలు అనివార్యమయ్యాయని బిర్లా అన్నారు. ప్రపంచ నిబద్ధతకు పునాదిగా రాజ్యాంగంలో పొందుపరచబడిన వసుధైవ కుటుంబకం పురాతన తత్వశాస్త్రం శాంతి, సామరస్యం, సమానత్వ సూత్రాలు కూడా ఉద్ఘాటించారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కార్యకలాపాలలో భారతదేశం చురుకైన పాత్ర గురించి చేప్తూ... భారతదేశం నిరంతరం బాధ్యతాయుతమైన ప్రపంచ సహకారంతో లోతైన భావంతో వ్యవహరిస్తోందని బిర్లా అన్నారు.

**NSD**

----------------------

**Jitendra CRISPR**

దేశంలోని గిరిజన జనాభాను ప్రధానంగా ప్రభావితం చేసే సికిల్ సెల్ వ్యాధికి దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ CRISPR ఆధారిత జన్యు చికిత్సను సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రారంభించారు. BIRSA 101 అని పిలువబడే ఈ చికిత్సను భగవాన్ బిర్సా ముండాకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దేశం అధికారికంగా సికిల్ సెల్ వ్యాధి రహిత దేశంగా మారే దిశగా తన నిర్ణయాత్మక ప్రయాణాన్ని

ప్రారంభించిందని, ఇది దేశ ప్రజారోగ్యం, జన్యు వైద్య రంగంలో ఒక చారిత్రాత్మక మలుపు అని అన్నారు.

**NSD**

----------------------

**India Post**

IIT ఢిల్లీలో నిన్న మొదటి Gen Z-నేపథ్యంలో పునరుద్ధరించబడిన పోస్టాఫీసు ను ప్రారంభించారు. దీనితో ఇండియా పోస్ట్ తన ఆధునీకరణ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుందని కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. నేటి విద్యార్థులు, యువ పౌరులతో ప్రతిధ్వనించే శక్తివంతమైన, యువత-కేంద్రీకృత ప్రదేశాలుగా పోస్టాఫీసులను మార్చాలనే కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా దార్శనికతను ఈ చర్య ప్రతిబింబిస్తుంది. విద్యార్థులతో కలిసి రూపొందించిన ఈ పోస్టాఫీసులో ఆధునిక అలంకరణ, Wi-Fi- జోన్‌లు, సృజనాత్మక గ్రాఫిటీ, IIT ఫైన్ ఆర్ట్స్ సొసైటీ కళాకృతులు ఉన్నాయి. ఇది QR-ఆధారిత పార్శిల్ బుకింగ్, విద్యార్థులకు అనుకూలమైన స్పీడ్ పోస్ట్ డిస్కౌంట్‌లతో సహా స్మార్ట్ సర్వీసెస్ సదుపాయాలు కలిగి ఉంది.

**NSD**

----------------------

**NIA- ANMOL BISHNOI**

ఢిల్లీ కోర్టు అన్మోల్ బిష్ణోయ్‌ను ఎన్ఐఏ 11 రోజుల కస్టడీకి అనుమతించింది. కాగా గ్యాంగ్‌స్టర్ అన్మోల్ బిష్ణోయ్‌ను అమెరికా నుండి నిన్న భారతదేశానికి తీసుకువచ్చారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు - అన్మోల్ బిష్ణోయ్‌ను NIA అరెస్టు చేసింది. అన్మోల్ బిష్ణోయ్ 2022 నుండి పరారీలో ఉన్నాడని దర్యాప్తు సంస్థ తెలిపింది.

**NSD**

----------------------

**AUSTRALIAN OPEN**

భారత షట్లర్లు లక్ష్యసేన్, హెచ్.ఎస్ ప్రణయ్ నిన్న సిడ్నీలో జరిగిన ఆస్ట్రేలియాన్ ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో పురుషుల సింగిల్స్ లో రెండవ రౌండ్ కు చేరుకున్నారు.

**NSD**

----------------------

**NCDC-AMIT SHAH**

Union Cooperation Minister Amit Shah has said that National Cooperative Development Corporation-NCDC has emerged as a strong medium for empowering cooperatives and providing them financial assistance. The Minister made these remarks while addressing the 92nd General Council meeting of the NCDC in New Delhi yesterday. Mr Shah emphasized the need to promote the circular economy in the sugar mills and dairy sector, which will directly benefit farmers. He highlighted NCDC's significant role in launching the country's first cooperative taxi service, which will greatly benefit drivers. He added that the new multi-state cooperative society has been registered, and driver enrolment along with technological development is under progress.

The Minister said that in the last few years NCDC's financial assistance to cooperatives has increased nearly fourfold to over 95 thousand crore rupees. He informed that with NCDC's assistance,more than one thousand Fish Farmers Producers Organisations-FFPOs have been strengthened. Mr Shah has said that NCDC will allocate 20 thousand crore rupees with a special focus on dairy, livestock, fisheries, and women cooperative societies.

In a statement, Ministry of Cooperation has said that NCDC has expanded the reach of cooperation by establishing a new regional office in Vijayawada and sub-offices in Jammu and Kashmir, Ladakh, Sikkim, Manipur, Mizoram, Tripura, Arunachal Pradesh, Meghalaya, and Nagaland. It stated that financial assistance is being provided for purchasing trawlers for deep-sea fishing in Maharashtra and Gujarat which has boosted the Blue Economy and economically empowered the fishing community,

especially women.

**PM SOUTH AFRICA VISIT**

Prime Minister Narendra Modi will be visiting Johannesburg, South Africa from 21st to 23rd of November to attend the 20th G20 Leaders' Summit. This will be the fourth consecutive G20 Summit held in the Global South. External Affairs Ministry said in a statement that at the Summit, Prime Minister will put forth India's perspectives on the G20 agenda. Prime Minister is expected to speak in all the three sessions of the Summit. On the margins of the G20 Leaders' Summit, Mr Modi is expected to hold bilateral meetings with some of the leaders present in Johannesburg. He will also be participating in the India-Brazil-South Africa Leaders' Meeting being hosted by South Africa.

**AUSTRALIAN OPEN**

Indian shuttlers enjoyed a good outing at the Australian Open 2025 badminton tournament in Sydney today, as Lakshya Sen, HS Prannoy and Kidambi Srikanth progressed to the second round of the BWF Super 500 event.

**VISA-UAE**

India has expanded its Visa-on-Arrival (VoA) facility for UAE nationals to include Cochin, Calicut and Ahmedabad international airports. With this move, UAE citizens now have access to VoA at nine major entry points across India. Earlier the facility was available at centres in New Delhi, Mumbai, Kolkata, Chennai, Bengaluru, Hyderabad and Kochi.

The facility is available exclusively to UAE nationals who have previously obtained an Indian e-visa or a regular paper visa. UAE citizens arriving in India under this scheme may stay for up to 60 days and can enter for tourism, business, conferences or medical purposes. The visa allows double entry within the 60-day period. Applicants must hold passports with a minimum validity of six months and may be asked to provide proof of funds, accommodation and return or onward travel. The VoA facility is not available to any UAE national whose parents or grandparents were born in or are permanent residents of Pakistan.The fee

for Visa-on-Arrival remains 2,000 or the equivalent in foreign currency for each passenger, including children. There is no limit on the number of times a UAE national may avail the facility in a year.

The expanded access aims to further streamline travel for UAE nationals and strengthen people-to-people ties, amid growing movement between the two countries for tourism, business and medical visits.<><><>

**MINORITY AFFAIRS - PILGRIMS**

Minority Affairs Minister Kiren Rijiju has expressed deep shock over the bus accident on the Medina-Mecca highway in Saudi Arabia that claimed the lives of Indian pilgrims. Ministry of Minority Affairs is in continuous touch with Indian Embassy officials, who are gathering more details and extending all possible assistance.

Embassy in Riyadh and the Consulate in Jeddah are also in touch with the Saudi Haj and Umrah Ministry, and other local authorities. The Consulate General of India, CGI Jeddah is closely monitoring the situation and is extending all required consular assistance, including hospital support and facilitation of essential formalities. The CGI has set up a camp office at the Indian Haj Pilgrims Office in Medina to assist the families of the Indian nationals who lost their lives in the accident. The Consulate has activated a toll-free helpline number to support the families of the deceased pilgrims, urging family members to reach out for immediate support.

**BIHAR NDA MEETING**

Janata Dal (United) chief Nitish Kumar will take oath today for the 10th time as the Chief Minister of Bihar. The swearing-in ceremony will be held at the historic Gandhi Maidan in Patna at 11:30 AM. Prime Minister Narendra Modi and many dignitaries will attend the event. Yesterday chief Nitish Kumar was elected as the leader of the National Democratic Alliance (NDA) legislature party. The decision was taken during a joint meeting of newly-elected MLAs of the five constituent parties of the coalition in Patna. NDA had achieved a landslide victory in the recently concluded state Assembly elections, returning to power by clinching 202 seats in the 243-member House. Earlier in the day, BJP leader Samrat Choudhary was elected as the leader of the party legislature, while Vijay Sinha was elected as the deputy leader.

**NIA-ANMOL**

A Delhi court today sent Anmol Bishnoi to 11 days of custody to the National Investigation Agency (NIA). The investigating agency produced Anmol, the brother and close aide of gangster Lawrence Bishnoi, amid tight security in Patiala House Court this evening after his arrest upon his deportation from the US. The court sent Anmol to 11 days of NIA custody on the agency's plea seeking 15-day custodial interrogation of the accused.

Anmol, wanted in connection with the killing of NCP leader Baba Siddique, the firing at actor Salman Khan’s residence in April 2024, the murder of Punjabi singer Sidhu Moosewala, and several other crimes. He had been detained in US in November last year. Absconding since 2022, the US based Anmol is the 19th accused who was arrested for alleged involvement in the terror-gangster syndicate led by his brother, Lawrence Bishnoi.

**INDIA POST**

The first Gen Z-themed revamped Post Office was inaugurated at IIT Delhi today. Communications Ministry said in a statement that India Post has marked a significant milestone in its modernization journey with this. This initiative reflects the vision of Communications Minister Jyotiraditya Scindia to transform Post Offices into vibrant, youth-centric spaces that resonate with today’s students and young citizens.

The revamped Campus Post Office at IIT Delhi represents a complete reimagining of postal engagement within educational institutions. Designed collaboratively with students, the space features modern aesthetics, Wi-Fi-enabled zones, creative graffiti and artwork by the IIT Fine Arts Society. It has smart service touch points including QR-based parcel booking and student-friendly Speed Post discounts. This transformation is part of a national initiative covering Revamp of 46 existing Post Offices located within educational campuses by 15th of December.

**JITENDRA CRISPR**

Science and Technology Minister, Dr. Jitendra Singh today launched country’s first indigenous CRISPR based gene therapy for Sickle Cell Disease, which primarily affects country's tribal population. The therapy,

named BIRSA 101 is dedicated to Bhagwan Birsa Munda, whose 150th anniversary was observed on the 15th of this month. Addressing the gathering, the Minister said, the country has formally begun its decisive journey towards becoming a Sickle Cell Disease-free nation, marking a historic turning point in the country’s public health and genomic medicine landscape.

**BIRLA- UN REFORM**

Lok Sabha Speaker Om Birla today underscored the importance of re-evaluating the United Nations’ current structure in light of a rapidly changing global landscape. He highlighted the need for reforms that address contemporary challenges. Mr Birla was addressing the inaugural session of 26th International Conference of Chief Justices of the World in New Delhi. Observing that in a world grappling with critical issues including war, terrorism, climate crises, and digital threat, Mr Birla said that dialogue, cooperation, and timely global reforms have become indispensable.

**( Byte- Om Birla )**

**https://x.com/ombirlakota/status/1991056487670821089**

In his address, Lok Sabha Speaker also highlighted country's ancient philosophy of Vasudhaiva Kutumbakam and the principles of peace, harmony, and equity enshrined in the Constitution as the foundation of the country’s global commitment. Highlighting country's active role in UN peacekeeping missions, Mr Birla affirmed that India has consistently acted with a deep sense of responsible global cooperation.